**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

విజయవాడ,

ప్రచురణార్థం/ ప్రసారార్థం : తేది : 9 జూలై, 2021

**సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం జూలై 8,9 తేదీల్లో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.శ్రీనివాసరావు అధ్యక్షతన విజయవాడలో జరిగింది. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు హాజరయ్యారు. సమావేశం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా ఈ క్రింది తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది. ప్రచురణార్థం పంపుతున్నాము. – జె.ప్రభాకర్, ఆఫీసు కార్యదర్శి**

# తీర్మానం

## కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ ప్రయత్నాలు ఆపాలి

విశాఖ స్టీల్‌ప్లాంట్ అమ్మకానికి దీపం ఆధ్వర్యంలో న్యాయ సలహాదారుడు, బదలాయింపు సలహాదారులను నియమించడానికి జూలై 7వ తేదీన కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం తీవ్రంగా ఖండిస్తున్నది. ఒకవైపు ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కార్మికులు, ప్రజలు ఆందోళన చేస్తుంటే, మరోవైపు ప్రజాభిప్రాయాన్ని లెక్కచేయకుండా ప్రయివేటీకరణ దిశగా చర్యలు తీసుకోవడం అక్రమం. శాసన సభ అభిప్రాయానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం అహంకారపూరితంగా వ్యవహరించడం సరికాదు.

జనవరి 27న విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను వ్యూహాత్మక అమ్మకం చేయాలని కేంద్ర ప్రభుత్వ క్యాబినేట్ నిర్ణయించినప్పటి నుండి స్టీల్‌ప్లాంట్ కార్మికులంతా ఆందోళన చేస్తున్నారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ శాసనసభ, విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ ఏకగ్రీవ తీర్మానం చేశాయి.

ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలకు మణిహారం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు కారుచౌకగా కట్టబెట్టాలని చేసే కుట్రలను విరమించుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశం డిమాండ్ చేస్తున్నది.

= = = =